# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

తేది.04-07-2019

సర్క్యులర్ నెం.21/2019

కామ్రేడ్,

బి.ఎస్.ఎన్.ఎల్. లో 8వ మెంబర్ షిప్ వెరిఫికేషన్‌కు గంటలు మోగినవి. తేది. 16-09-2019 న ఎన్నికలు జరుగును. గుర్తింపు యూనియన్‌లను ఎన్నుకొంటారు. ఈ క్లిష్ట సమయంలో బి.ఎస్.ఎన్.ఎల్.లో జరుగు ఎన్నికలకు చాలా ప్రాధాన్యమున్నది. “ఎవరు పెద్ద అన్నది కాదు ఇక్కడ” ముందు బి.ఎస్.ఎన్.ఓల్.ను ఎలా కాపాడుకోవాలన్నదే పెద్ద సమస్య. బి.ఎస్.ఎన్.ఎల్. యుంటేనే 3వ పి.ఆర్.సి, న్యూ ప్రమోషన్ పాలసీ మొదలగునవి సాధించుకుంటామని గ్రహించాలి.

కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఏర్పడింది.. శ్రీ రవిశంకర్ ప్రసాద్ గారిని మన మంత్రిగా నియమించారు. వారు పదవీ బాధ్యతలు స్వీకరించగానే బి.ఎస్.ఎన్.ఎల్., యం.టి.ఎన్.ఎల్. సంస్థలు ఆరోగ్యంగా యుండాలని సూచించారు. ఇది మంచి సంకేతంగా భావిస్తున్నాము. మంత్రి గారికి అన్ని విషయాలపై మంచి అవగాహనయున్నది. వారు ఇది వరకు మంత్రిగా యున్నప్పుడు బి.ఎస్.ఎన్.ఎల్. (2014-15)లో వరుసగా 3 సం॥లు ఆపరేషనల్ ప్రాఫిట్‌లోకి వచ్చింది. ఆర్థిక ఇబ్బందులలో యున్న కంపెనీని ఆదుకోవాలని మనవి చేస్తున్నాము.

ప్రస్తుతము బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక పరిస్థితి జఠిలంగా మారింది. దానికి 1.67 లక్షలున్న ఉద్యోగులు బాధ్యులు కారు. ప్రభుత్వ విధానాలే పెద్ద కారణం. మరియు రాయితీలు కలిగి యున్న ప్రైవేట్ కంపెనీలు కూడా కారణము.

గతంలో బి.ఎస్.ఎన్.ఎల్.ను డి.ఓ.టి. నుండి ఏర్పర్చిన ఈ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి యున్నది. ఇది ప్రభుత్వ కంపెనీ. అయినా 2001 నాటి ఒప్పందము ప్రకారము ఈ 19 సంవత్సరాలలో ప్రభుత్వము కంపెనీకి ఏ మాత్రం ఆర్థిక సహాయము చేయలేదు. అయినా ఇందులో పనిచేస్తున్న ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తు కంపెనీని కాపాడుకుంటున్నారు. వారందరికీ వందనాలు తెలియజేస్తున్నాము.

కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. కంపెనీ నెలసరి ఆదాయము 1200 కోట్లు, ఖర్చు 2200 కోట్లు (1300 కోట్లు జీతాలకు +900 ఇతర ఖర్చులు). కంపెనీ సుమారు 20,000 కోట్లు అప్పులో యున్నదని తెలిసింది. 8000 నుండి 9000 కోట్లు పేమెంట్స్ చేయాల్సి యున్నది. సర్కిల్‌లలో కాపిటల్ ఎక్స్‌పెండీచర్‌పై బ్యాన్ పెట్టారు. 40% ఖర్చులు తగ్గించాలని కార్పోరేట్ ఆఫీసు సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. కరెంటు బిల్లులు కట్టని కారణంగా ఎక్సేంజీలు / బి.టి.ఎస్.లు మూతపడే పరిస్థితికి వస్తున్నది. బి.ఎస్.ఎన్.ఎల్. అభివృద్ధికి రాత్రింబగళ్లు ఉద్యోగులతో సహకరించే మజ్దూర్లకు 4 నెలల నుండి జీతాలు రావడం లేదు. బ్యాంకులోన్లు, సొసైటీ లోన్లు, ఎల్.ఐ.సి. ప్రిమియమ్లు మరియు ఇతర రికవరీలు సంబంధిత హెడ్స్‌కు రెండు నెలల నుండి వెళ్ళుట లేదు. ఈ రోజు బి.ఎస్.ఎన్.ఎల్.లో 7.4 లక్షల కి.మీటర్లు యున్న ఆప్టికల్ నెట్ వర్క్‌ను మన నుండి వేరు చేసి కొత్త కంపెనీని పెట్టాలనే ఆలోచనలో యున్నట్టు తెలుస్తుంది.

మరి ఇట్టి పరిస్థితులలో వి.ఆర్.ఎస్. అని, రిటైర్‌మెంట్‌వయస్సు తగ్గించాలనేవి ఎక్కువ ప్రచారములో ఉన్నవి. వీటిపై డి.ఒ.టి. బి.ఎస్.ఎన్.ఎల్.లో ఏదో నసుగుతుందని తెలుస్తుంది. ఏ అధికారి గాని ఇది అవునని లేక కాదని అనటం లేదు. దీనిపై యూనియన్‌లు / అసోసియేషన్లతో చర్చలు లేవు.

ఇటువంటి పరిస్థితులలో మన ఎన్నికలు వచ్చినవి. మనందరి బాధ్యత పెరిగింది. ఒకరినొకరము నిందించుకోవాల్సిన సమయం కాదిది. మనందరము కలిసి కంపెనీని కాపాడుకుందాము, 3వ పి.ఆర్.సి.ని సాధించుకుందాము.

2. ఖమ్మం జిల్లా వార్షిక సమావేశము తేది. 13-05-2019న కా॥ జాఫర్ హుస్సేన్ గారి అధ్యక్షతన జిల్లా యూనియన్ ఆఫీసు ఆవరణలో జరిగింది. మొదట జాతీయ జెండాను కా॥ జాఫర్ హుస్సేన్ గారు ఎగుర వేయగా ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను కా॥ సర్కిల్ కార్యదర్శిగారు ఎగుర వేసినారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని బ్రాంచీల నుండి ప్రతినిధులు మరియు జిల్లా

కార్యవర్గ సభ్యులు హాజరైనారు. జిల్లా కార్యదర్శి కా॥ టి. దుర్గారావు గారు వార్షిక నివేదిక, జమా ఖర్చుల వివరాలు సభలో నుంచారు. దీనికి సభ ఆమోదము తెలిపింది జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో ఎన్.ఎఫ్.టి.ఇ.ని భలోపేతం చేయటానికి తీసుకోవాల్సిన చర్యల గూర్చి మాట్లాడుతు సమస్యల పరిష్కారములో సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రాంచి కార్యదర్శులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బి.ఎస్.ఎన్.ఎల్. యం.ఆర్.ఎస్.తో పడుతున్న ఇబ్బందులను వివరించారు. కా॥ సర్కిల్ కార్యదర్శి సభ్యులేవనెత్తిన ప్రశ్నలకు జవాబు చెప్పుతూ, బి.ఎస్.ఎన్.ఎల్.ను కాపాడుట మన ప్రథమ కర్తవ్యముగా భావించాలని కోరారు. అదే విధంగా 3వ పి.ఆర్.సి., వి.ఆర్.ఎస్., రిటైర్‌మెంట్ వయస్సు తగ్గించుట, పరీక్షలుగూర్చి సవివరంగా తెలియజేశారు. కారుణ్య నియామకాల పై గూడా వివరణ ఇచ్చారు. కా॥ సింగు నరసింహారావు ఎ.ఐ.టి.యు.సి. రాష్ట్ర నాయకులు, శ్రీ ఉమా శంకర్, డి.జి.ఎం, శ్రీ అచ్యుత్ రామారావు ఎ.జి.ఎం.లు పాల్గొని తమ సందేశాలను ఇచ్చారు.

కా॥ చలపతిరావు, కా॥ టి. దుర్గారావు, కా॥ కృష్ణమూర్తి టి.టి.లు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మరియు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కా॥ జాఫర్ హుస్సేన్ గారిని గౌరవ అధ్యక్షులుగా సభ నియమించినది. కా॥ చలపతిరావు గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

3. **6వ సర్కిల్ కార్యవర్గ సమావేశములు:-** తేది. 14-05-2019న తెలంగాణ రాష్ట్ర 6వ కార్యవర్గ సమావేశము కా॥ నరేందర్ గారి అధ్యక్షతన ఖమ్మంలోని సి.పి.ఐ. కార్యాలయంలో జరిగింది. మొదట జెండా వందన కార్యక్రమములో కా॥ టి. నరేందర్ గారు జాతీయ జెండా ఎగురవేయగా, కా॥ చందేశ్వర్ సింగ్, ప్రధాన కార్యదర్శి గారు ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను ఎగురవేశారు. రాష్టంలోని పది జిల్లాల నుండి జిల్లా కార్యదర్శులు, సర్కిల్ కార్యవర్గ సభ్యులు హాజరైనారు. ఈ సమావేశాలకు కా॥ చందేశ్వర్ సింగ్ ప్రధాన కార్యదర్శి, కా॥ చంద్రశేఖర్ రావు, ఎ.పి. రాష్ట్ర కార్యదర్శి, కా॥ సింగు నరసింహారావు ఎ.ఐ.టి.యు.సి. నాయకులు కా॥ బాగాహేమంత రావు జిల్లా కార్యదర్శి సి.పి.ఐ. కా॥ క్లైమెట్, జిల్లా ఎ.ఐ.టి.యు.సి. కార్యదర్శి గార్లు ముఖ్య అతిథులుగా హాజరైనారు.

ఖమ్మం జిల్లా వారు అతిధులను ఎన్.ఎఫ్.టి.ఇ. ఖండువా మరియు బోకేలతో సత్కరించారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శి, సర్కిల్ అధ్యక్షులు, సర్కిల్ కార్యవర్గముకు మెమోంటోలు ఇచ్చి సత్కరించారు. ఖమ్మం జిల్లా పూర్వ అధ్యక్షులు కా॥ జాఫర్ హుస్సేన్ గారిని ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. కా॥ సి.సింగ్, జి.ఎస్. గారు సభను ప్రారంభిస్తు రాబోయే కాలం పరిక్షా సమయంగా గుర్తించాలని చెప్పారు. 3వ పి.ఆర్.సి. తప్పక వస్తుందని నమ్మకంగా చెప్పారు. అందరము కలిసి కట్టుగా పోరాడితేనే కంపెనీని కాపాడు కోగలమని చెప్పారు. బి.ఎస్.ఎన్.ఎల్.లో ఎన్నికల గంటలు మ్రోగుతున్నవి. కావున ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సర్కిల్ కార్యదర్శి మాట్లాడుతూ ట్రాన్స్‌ఫర్ పాలసీ, వి.ఆర్.ఎస్. రిటైర్‌మెంట్ వయస్సు తగ్గించుట మొదలగు సమస్యలపై వివరించారు. ప్రత్యేకించి వాట్సప్ మెసేజ్‌లపై వివరిస్తు అవి ఇచ్చే వారు ఎందుకు ఇస్తున్నారో తెలుసుకోవాల్సిన ఆవశ్యకత మరియు తప్పుడు మెసేజ్‌ల వల్ల యూనియన్‌కు ఎంత నష్టము కలుగుతుందో వివరంగా చెప్పారు. ఒక వేళ మెసేజ్‌లు ఇచ్చే వారు తమ పద్ధతి మార్చుకోక పోతే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిక చేశారు. జూన్ 8 నుండి జూన్ 10 వరకు మైసూరు పట్టణములో జాతీయ విస్తృత కార్యవర్గ సమావేశములు జరుగుతావని తెలియజేస్తు, బి.ఎస్.ఎన్.ఎల్. ఎన్నికల గూర్చి తేది. ~~29~~ 22-05-2019న సమావేశము జరిగిందని చెప్పుతూ, గుర్తింపు యూనియన్‌ల గూర్చి తేది. 16-09-2019న ఎన్నికలు జరుగగలవని సూచనా ప్రాయంగా తెలియజేశారు. ఆ తరువాత జిల్లా కార్యదర్శులు, జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులు, మాట్లాడుతూ సమిస్యలపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. జె.ఇ. పరీక్షలో ఉత్తీర్ణులైన వారు మాట్లాడుతూ ఎన్.ఎఫ్.టి.ఇ. చేసిన కృషిని మరచిపోలేమని కేంద్ర యూనియన్, సర్కిల్ యూనియన్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా కేంద్ర యూనియన్‌కు 10 వేలు విరాళంగా ఇచ్చారు. వారికి ధన్యవాదములు కా॥ టి. దుర్గారావు జిల్లా కార్యదర్శి మరియు వారి సహచరులు సమావేశములు సజావుగా జరుగటానికి చేసిన కృషి మరువ రాదు. వారందరికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తుంది. కా॥ టి. దుర్గారావు గారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

4. **హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశము** తేది. 16-05-2019న జిల్లా యూనియన్ ఆవరణలో కా॥ విఠల్ గారి అధ్యక్షతన జరిగింది. అన్ని బ్రాంచీల నుండి సభ్యులు హాజరైనారు. కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి గారు ఆర్గనైజేషన్‌పై పరిస్థితి

వివరిస్తూ కొందరు మిత్రులు వాట్స్‌ప్ లలో అవసరము లేని విషయాలు వ్రాస్తున్నారు దీని వల్ల ఆర్గనైజేషన్‌కు నష్టము వాటిల్లుతుందని చెప్పినారు. అటువంటి వారిపై చర్యల గూర్చి తెలియజేశారు. బ్రాంచి కార్యదర్శులు, సభ్యులు తమ తమ అభిప్రాయాలు చెప్పుతూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నా వారిపై చర్య తీసుకోవాలని చెప్పుతూ ఆ బాధ్యతను జిల్లా కార్యదర్శికి ఇచ్చారు. కా॥ సర్కిల్ కార్యదర్శి బి.ఎస్.ఎన్.ఎల్. పుట్టుక గూర్చి వివరంగా చెప్పారు. అదే విధంగా బి.ఎస్.ఎన్.ఎల్.లో పని చేస్తున్న యూనియన్‌లన్నీ కలిసి సంస్థను కాపాడుటకు పాటు పడాలని చెప్పారు. ప్రస్తుతం బి.ఎస్.న్.ఎల్. చాలా ఇబ్బందిలోనికి నెట్టపడుతుందని చెప్పుతూ, 3 రోజుల సమ్మెను జయ ప్రదం చేసిన అందరికి కృతజ్ఞతలు చెప్పారు. పెండింగులో ఉన్న 3వ పి.ఆర్.సి., పెన్షన్ రివిజన్ మొ॥నవి సాధించుకోవాలంటే చాలా పోరాటాలు, త్యాగాలు చేయాల్సిన సమయం రాగలదని సూచన ప్రాయంగా చెప్పారు. ఆర్గనైజేషన్‌కు నష్టము చేస్తున్న వారు ఎంతటి వారైనా వారిపై చర్య తప్పనిసరి అని తెలియజేశారు. వి.ఆర్.ఎస్. రిటైర్‌మెంట్ వయస్సు తగ్గించుట, గూర్చి తెలియజేస్తూ బి.ఎస్.ఎన్.ఎల్./డాట్‌లలో ఏదో గోప్యంగా జరుగుతుందని, కాని యూనియన్‌లతో చర్చించకుండా,మేనేజ్‌మెంట్ తమ నిర్ణయాన్ని బయటపెట్టి ప్రమాదమున్నదని చెప్పారు. జిల్లా కార్యవర్గము కా॥ ఎస్.ఎ. జబ్బార్, కా॥ జబ్బార్ జె.ఇ, మరియు కా॥ ఈశ్వర్ లింగము గార్లు పదవీ విరమణ పొందిన సందర్భముగా వారిని ఘనంగా సన్మానించారు. కా॥ ఎస్.ఎ. జబ్బార్ జె.ఇ. గారు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి రావటము విశేషము వారు సమావేశానికి వచ్చిన వారందరికి భోజన సదుపాయము కలుగజేశారు. వారికి కృతజ్ఞతలు. కా॥ పరంజ్యోతి సర్కిల్ కోశాధికారి, కా॥ కృష్ణారెడ్డి ఎ.సి.ఎస్., కా॥ ఎన్. వేంకటేశ్వర్లు, ఎ.సి.ఎస్., కా॥ సాధిక్ మియా సర్కిల్ ఉపాధ్యక్షులు మరియు కా॥ క్రిష్ణ, ఎ.సి.ఎస్. గార్లు సర్కిల్ యూనియన్ తరపున హాజరైనారు. కా॥ సత్యనారాయణ ఎ.డి.ఎస్. గారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

5. **కా॥ జె. రాజరత్నం ఒ.ఎస్. గారి పదవీ విరమణ సమావేశము** తేది. 31-05-2019న మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగింది. జిల్లా కార్యదర్శి కా॥ పి. ఆంజనేయులు మరియు వారి సహచరులు కా॥ జె. రాజరత్నం గారి పదవి విరమణ సందర్భముగా ఘనంగా సన్మాన సమావేశము జి.ఎం.టి.డి. కార్యాలయ ఆవరణలో ఏర్పర్చినారు. జిల్లాలోని అన్ని మూలల నుండి 300 కుపైగా ఉద్యోగులు ఈ సమావేశానికి హాజరైనారు. ఎన్నో సంవత్సరాల క్రింద రిటైర్డ్ అయిన వారు, కా॥ రాజరత్నం గారి చిన్ననాటి స్నేహితులు హాజరై వారిని సన్మానించారు. మొదట జిల్లా యూనియన్ వారు కా॥ రాజరత్నం మరియు వారి సతీమణిని గజమాలతో సత్కరించారు. అదే విధంగా వారికి కృత్త బట్టలు కానుకగా ఇచ్చినారు. ఎన్.ఎఫ్.టి.ఇ. పేరుతో తయారు చేసిన బంగారు ఉంగరాన్ని కూడా బహుకరించారు. సమావేశము ప్రత్యేకత ఏమనగా కా॥ రాజరత్నం గారే సభకు అధ్యక్షత వహించినారు. వారికి రత్నాలాంటి ముగ్గురు కూతురులున్నారు. వారి తల్లి, అన్నదమ్ములు కూడా ఈ సన్మాన సమావేశానికి హాజరైనారు. ఆ తరువాత జి.ఎం.టిడి. శ్రీ వేణుగోపాల్ గారి అధ్యక్షతన సమావేశమై మేనేజ్‌మెంట్ ద్వారా కా॥ జె. రాజరత్నం గారిని శాలువ, బోకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమమును శ్రీమతి హేనా, ఎ.జి.ఎం.(ఎ) గారు నిర్వహించారు. జిల్లాలోని డి.జి.ఎం. (ఎ), డి.జి.ఎం.(ఎఫ్) మరియు ఇతర అధికారులు హాజరై కా॥ జె. రాజరత్నం గారి పనితనమును కొనియాడినారు. వారు మంచి స్నేహశాలి అని అందరికి అన్ని వేళల సహాయాన్ని చేస్తారని కొనియాడారు. సభలో నున్న వారు వారిని శాలువలతో సన్మానించారు. వారి సతీమణి శ్రీమతి ప్రమీల శుభాషిణి మరియు వారి పెద్ద కూతురులు మాట్లాడుతూ ఎన్.ఎఫ్.టి.ఇ. జిల్లా యూనియన్‌కు కృతజ్ఞతలు తెలియ జేశారు. సర్కిల్ యూనియన్ నుండి సర్కిల్ కార్యదర్శి , మరియు కా॥ జి. కృష్ణారెడ్డి ఎ.సి.ఎస్. మరియు ఎ.ఐ.టి.యు.సి. నాయకులు హాజరై కా॥ రాజరత్నం దంపతులను శాలువతో సత్కరించి వారికి శుభాభివందనములు తెలియచేశారు. చివరిగా కా॥ జె. రాజరత్నం గారు మాట్లాడుతూ వచ్చిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు అనుభవాలను కూడా వివరించారు. ముఖ్యంగా వారు కా॥ ఆంజనేయులు జిల్లా కార్యదర్శి మరియు వారి మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

6. **కా॥ ఎం. పరుశురాములు, జిల్లా కార్యదర్శి సంగారెడ్డి గారు ఇక లేరు** వారు తేది. 18-06-2019న రాత్రి 9.20 ని॥లకు మరణించినారని చెప్పుటకు చింతిస్తున్నాము. వారు తేది. 10-03-1960న కొండపాక గ్రామంలో జన్మించినారు. వారి తండ్రి పేరు రామచంద్రాగౌడ్, తల్లి పేరు శ్రీమతి రాజవ్వ, వీరు తేది. 28-05-1982న లైన్‌మెన్‌గా ప్రమోషన్ పొందినారు. వీరికి ధర్మపత్ని, తోబుట్టువులు మరియు కూతురు ఉన్నారు. వారు లైన్‌స్టాఫ్ యూనియన్‌కు చాలా సంవత్సరాలు జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ వచ్చారు. చనిపోయే నాటికి కూడా వారు జిల్లా కార్యదర్శిగా ఉన్నారు. వీరు ఎ.పి. సర్కిల్ ఉన్నప్పుడు కొంత కాలము రాష్ట్ర అధ్యక్షుడిగా

పనిచేశారు. కా॥ పరుశురాములు గారు, కా॥ ఓ.పి. గుప్తా గారికి అనుంగ శిష్యులు, మంచి ఆలోచన గల వ్యక్తి, నిర్మోహమాటంగా మాట్లాడుటలో వారికి వారే సాటి. కార్మికుల సమస్యలు పరిష్కరించుటలో మంచి ప్రతిభా శాలి. ఎవరికీ బయపడే మనస్తత్వము కాదు. సమస్యలపై చర్చించుటలో మంచి మేథావి. ఎవరితో కూడా కాంప్రమైజ్ కావడం వారికి నచ్చక పోయి వుండేది. ఆయన కంఠం కంచులాగా మ్రోగుతుండేది. వీరు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో పనిచేసియున్నారు. ఎన్.ఎఫ్.టి.ఇ. తెలంగాణ సర్కిల్ ఒక మంచి నాయకుడిని కోల్పోయింది. వారి స్థానాన్ని భర్తీ చేయుట చాలా కష్టము. వారి భావాలు కొన్ని కఠినంగా అనిపించినా ఉపయోగకారిగా ఉండేవి. అందుకే వారి ప్రత్యేకతను ఎన్ని మార్లు చర్చించినా తక్కువే. వారికి వారి ఖ్యాడర్‌లోనూ, మంచి పటుత్వం వుండేది. అందుకే వారిని ధన్యజీవి అని అంటాము. వారిని మరువలేము. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కల్పించాలని, మరియు కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రార్థిస్తున్నాము. తెలంగాణ ఎన్.ఎఫ్.టి.ఇ. వారికి ఘన నివాళులు అర్పిస్తున్నది. కా॥ పరుశురాములు అమర్‌రహే! జోహార్ పరుశురాములు జోహార్!

7. **విస్తృత జాతీయ కార్యవర్గ సమావేశంలు:-** మైసూరు పట్టణములో తేదీ.08-06-2019 నుండి 10-06-2019 వరకు జరిగినది. బెంగాల్ మినహా అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరైనారు. ప్రస్తుతం బి.ఎస్.ఎన్.ఎల్.లో నెలకొన్న పరిస్థితులు మరియు 8వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌లో అనుసరించాల్సిన పద్ధతులపై నిర్ణయాలు తీసుకున్నారు. (11) మంది సర్కిల్ కార్యదర్శులతో ఒక కమిటీ వేసినారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుండి సర్కిల్ కార్యదర్శి, కా॥ జి. కృష్ణారెడ్డి, ఎ.సి.ఎస్., కా॥ వెంకటేశ్వర్లు, ఎ.సి.ఎస్, కా॥ మస్తాన్ వలీ జిల్లా కార్యదర్శి నిజామాబాద్, కా॥ వి. శ్రీరాం రెడ్డి, జిల్లా కార్యదర్శి కరీంనగర్, కా॥ సుధాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి నల్లగొండ నుండి హాజరైనారు. వీరు కాక హైదరాబాద్ నుండి ముగ్గురు కామ్రేడ్లు, నిజామాబాద్ నుండి ఐదుగురు కామ్రేడ్లు కూడా ఈ సమావేశాలకు హాజరైనారు. కా॥ కె.ఎస్. శేషాద్రి, డిప్యూటీ జి.ఎస్., కా॥ ఎ.సి. కృష్ణారెడ్డి సర్కిల్ కార్యదర్శి, కర్నాటక, మరియు వారి కామ్రేడ్లు ఈ సభలు జరుపుటలో మంచి నైపుణ్యాన్ని కనబర్చి అందరి మన్ననలు పొందారు. తెలంగాణ సర్కిల్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

8. **తేదీ. 01-07-2019** నుండి 5.3% ఐ.డి.ఎ. పెరిగింది. మొత్తం 141.4 + 5.3 - 146.7% ఐ.డి.ఎ. తేదీ. **01-07-2019** నుండి వస్తుంది.

9. **టెలికం టెక్నీషియన్ పరీక్ష** తేది. 08-09-2019 న జరుగును. తేది. 14-08-2019లోగా అప్లికేషన్లు పెట్టుకోవాలి. ఈ పరీక్షకు హాజరైయ్యే వారు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. వయస్సుతో సంబంధం లేదు. వారు డిపార్టుమెంటులో పనిచేస్తూ ఉండాలి. పరీక్ష ఆఫ్‌లైన్‌లో జరుగును, గుర్తించాలి.

10 **జె.ఇ. (టి.టి.ఎ) పరీక్ష** ఆగస్ట్ 2019నెలలో తప్పక జరుపగలమని కార్పోరేట్ ఆఫీసు తెలియజేసింది. ఇంకా 5 సర్కిళ్ళ నుండి ఖాళీల వివరములు రావలసి వున్నదని కూడా తెలియజేశారు. ఈ పరీక్ష ఆఫ్ లైన్‌లో జరుగును. పరీక్షకు నోటిఫికేషన్ జారీ చేయించుటకు కేంద్ర యూనియన్ అన్ని విధాలు కృషి చేస్తున్నది.

11. ఎన్.ఇ.1 నుండి ఎన్.ఇ.3 స్కేళ్ళలో ఉన్న ఆయాలు, స్వీపర్లు, వాచ్‌మెన్లు, గేట్‌మెన్లు, ఆఫీసు ప్యూనులు, క్లీనర్లు, దఫ్తరీలు మొదలగు క్యాడర్లలో ఉన్న వారిని ఇక నుండి **"అటెండెంట్"**గా పిలుస్తారు.

12. శ్రీ పి.కె. పురువార్ గారు తేదీ. 01-07-2019 నుండి బి.ఎస్.ఎన్.ఎల్.కు సి.ఎం.డి.గా నియమితులైనారు.

*ఉద్యమాభివందనములతో...*

ఎ.రాజమౌళి

**(ఎ.రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్థిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**